## కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి ( కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో శనివారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు). టమాట 17, వంకాయ 23, బెండ 40, పచ్చిమిర్చి 35, బజ్జి మిర్చి 28, కాకర 42, బీర 40, క్యాబేజీ 13, ఫ్రెంచ్ బీన్స్ 85, క్యారెట్ 35, కాలీఫ్లవర్ 28, దొండ 23, చిక్కుడు 75, గోరుచిక్కుడు 37, బీట్‌రూట్ 23, క్యాప్సికం 57, ఆలు 24, కీర 23, దోస 18, సోర 12, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపారక 75, ఉల్లిగడ్డ 20, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటి 8 నుంచి 10, చామగడ్డ 33, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 26, గుమ్మడి 20, నిమ్మకాయలు(12) 30 నుంచి 40, మునగకాయ(1) 5 నుంచి 6, పొప్పడి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

## ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఉచిత భోజనం, తాగు నీటి సరఫరా

తెలుగు యూనివర్సిటీ : మృగశిర సందర్భంగా బత్తిన సోదరులు పంపిణీ చేస్తున్న చేప ప్రసాదం కోసం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ కు చేరుకున్న ప్రజలకు ఉచితంగా ఆహార పదార్థాలను పంపిణీ చేస్తున్న తెలంగాణ బసవ కేంద్రం అధ్యక్షుడు డాక్టర్ నాగ్‌నాథ్ మాశెట్టి ఆధ్వర్యంలో శనివారం పూజలు నిర్వహించి భోజనాలు, తాగు నీటిని సరఫరా చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో వచ్చే వారికి శని, ఆది, సోమవారాల్లో ఉదయం టిఫిన్, టీ, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు తాగు నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టారు. 25 ఏండ్లుగా నిర్వహించడంలోనే తృప్తి ఉన్నదని నాగ్‌నాథ్ మాశెట్టి తెలిపారు. ఆదివారం ప్రసాదం పంపిణీ చేస్తున్న తరుణంలో ముందుగానే ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చారని వారికి ఏ లోటు లేకుండా ఆహారం అందిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం పాలక మండలి మాజీ సభ్యుడు, బసవ సంక్షేమ సమితి అధ్యక్షుడు కాల్వ మల్లికార్జునప్ప, నాయకులు గోవింద్ రాఠీ, ప్రతినిధులు దినేశ్, నాగరాజ్, అశోక్ మాసెట్టి, రమేశ్ సోలపురే, బాబు మాసెట్టి, ప్రశాంత్, సంతోష్ పాల్గొన్నారు.

# త్యాగనిరతికి ప్రతీక.. బక్రీద్


ఎమ్మెల్యే కృష్ణారావును సన్మానిస్తున్న జిల్లా మైనార్టీ అధ్యక్షుడు గౌసిద్దీన్


రోడామేస్త్రీ నగర్‌లో జరిగిన బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్


కేపీహెచ్‌బీ కాలనీలో ప్రార్థనల్లో ఎమ్మెల్యే కృష్ణారావు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు గౌసిద్దీన్


ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు


అల్విన్ కాలనీ డివిజన్లో ప్రార్థనలలో ముస్లింలు

దుండిగల్, జూన్ 7: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో బక్రీద్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పలు ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. రోడా మేస్త్రీ నగర్, కుతుబుల్లాపూర్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల పరిధిలోని పలు ప్రాంతాల్లో బక్రీద్‌ను ముస్లిం సోదరులు శాంతియుతంగా జరుపుకున్నారు.

- గాజులరామారం సర్కిల్ , చింతల్ డివిజన్ పరిధి, హెచ్ఎంటీ కాలనీలో కుత్బుల్లాపూర్ మండల్ అహ్లే హదీస్ ఈద్గా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బక్రీద్ ప్రార్థనల్లో బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్యాగం, ప్రేమ, సమానత్వానికి బక్రీద్ ప్రతీకగా నిలుస్తుందనిఅన్నారు. కుత్బుల్లాపూర్ మండల్ అహ్లే హదీస్ ఈద్గా సొసైటీ సలహాదారులు ఎండీ హమీద్, అడ్వకేట్ హుస్సేన్, ఎండీ అబ్దుల్ రజాక్, ఎండీ ఇబ్రహీం, అక్బర్ ఖాన్, ప్రెసిడెంట్ ముహమ్మద్ ఆదిల్, ఉపాధ్యక్షులు ఎండీ ఇబారత్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హకీమ్, కోశాధికారి ఎండీ సిరాజ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అబ్దుల్ బరి పాల్గొన్నారు.

- నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయ సమీపంలోని ఈద్గా వద్ద బాచుపల్లి మండల మైనార్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బక్రీద్ ప్రార్థనల్లో ఐదు వేల మంది ముస్లింలు ప్రార్థనలు చేసారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 7 : త్యాగ నిరతికి ప్రతీక బక్రీద్ అని, ప్రజలందరూ కలిసిమెలిసి పండుగలు జరుపుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కేపీహెచ్‌బీ కాలనీలోని ఈద్గాలో బక్రీద్ సందర్భంగా ఎమ్మెల్యే ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగాన్ని వ్యాపింపచేయడమే చేయడమే బక్రీద్ ముఖ్య ఉద్దేశమన్నారు. పండుగను కలిసిమెలిసి జరుపుకోవాలని, అల్లా దయతో ప్రతిఒక్కరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ గౌసిద్దీన్, పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన నాయకులు


అల్లాపూర్ : త్యాగానికి ప్రతీక బక్రీద్ అని అల్లాపూర్ కార్పొరేటర్ సబిహాబేగం అన్నారు. కార్పొరేటర్ కుటుంబసభ్యులతో కలిసి భక్తి శ్రద్ధలతో పండగను జరుపుకున్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించామని తెలిపారు.


కొండాపూర్, జూన్ 7 : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం కొండాపూర్‌లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. న్యూ హఫీజ్ పేట్ లోని నమాజ ఈదుల్ అజహ ఈద్గా దర్గాహ షరీఫ్ హజ్రత్ సాలార్ ఏ దర్గా ముతవల్లి సజ్జాద నషీన్ సుల్తాన్ అహ్సాన్ -ఉద్-దౌలా సాహబ్ ఆధ్వర్యంలో ముస్లింలు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.






## ఆకట్టుకున్న కూచిపూడి..భరతనాట్యం



కొండాపూర్ : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నృత్యకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మాదాపూర్‌లోని శిల్పారామంలో శనివారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలో భరతనాట్యం, కూచిపూడి ప్రదర్శనలు అలరించాయి. చెన్నై నుంచి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి రాజేశ్వరి , శ్రీముఖి నృత్యాలయ నాట్యగురువు మనస్విని కోసూరు శిష్యబృందం కూచిపూడి అంశాలను మనస్విని, అంజనా, రుక్మిణి, హిమశ్రీ, శ్రీలేఖ, భువన, సహస్ర, హరిణి, దివ్య శ్రీ, ఆరాధ్య, శ్రీనిక, రుత్విక, అన్విక, విజయ శ్రీ, పూర్వీక, మాన్విత, హరిహర ప్రదర్శించారు.

## వీనుల విందుగా.. సంకీర్తనలు


కార్యక్రమంలో సంకీర్తనలను ఆలాపిస్తున్న కళాకారులు

మాదాపూర్, జూన్ 7: కళాకారులు శ్రీస్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి సంకీర్తనలను ఆలాపించి భక్తులను విశేషంగా అలరించారు. అన్నమయ్య పురంలో పద్మశ్రీ, డా. శోభరాజు ఆధ్వర్యంలో శనివారం అన్నమాచార్య భావన వాహిని విద్యార్థులచే సంకీర్తనల కార్యక్రమాన్ని నిర్వహించారు. శృతిలయ మ్యూజిక్ అకాడమీ గురువు చింతద శివరంజని రామ్ శిష్యులు కాశ్యప్, దివిజ, జయశ్రీ, గాయత్రి, ధృవిన్, హర్షిని, హారిక, తరంగిణి, చైతన్య, సాయి ప్రణవి, అన్విత చే తొలుత విష్ణు సహస్రనామ స్తోత్రము, లక్ష్మి అష్టోత్తర శతనామ స్తోత్రం, అన్నమయ్య అష్టోత్తరం, గురు స్తుతితో ప్రారంభించారు. సుదర్శన్ కీబోర్డు, శ్రీధర్ తబలా సహకారం అందించారు. కళాకారులను సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డా. నందకుమార్, శోభా రాజు జ్ఞాపికలతో సన్మానించారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 7: అనారోగ్యంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాచుపల్లికి చెందిన రేపాల శ్రవణ్‌కుమార్ (42) కేపీహెచ్‌బీ కాలనీ అడ్డగుట్టలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో అంటూ ఉద్యోగం కోసం అన్వేషిస్తున్నాడు. ఇతడికి పదేండ్లుగా చక్కర వ్యాధి ఉన్నది. పది రోజులుగా జ్వరం రావడంతో వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందుతున్నాడు. శనివారం ఉదయం 11 గంటలకు హాస్టల్ గదిలో కదలకుండా ఉండడంతో.. నిర్వాహకులు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. గుండెపోటుతో మృతి చెంది ఉండవచ్చని, మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే దిశగా..


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మభూషణ్, ఢిల్లీ ఎయిమ్స్ కార్డియాలజీ మాజీ హెడ్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి

మాదాపూర్, జూన్ 7: ఆరోగ్య సంరక్షణ రంగంలో స్థిరమైన సంరక్షణ పద్ధతులు, పర్యావరణ బాధ్యతను ప్రోత్సహించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మభూషణ్, ఢిల్లీ ఎయిమ్స్ కార్డియాలజీ మాజీహెడ్, డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి అన్నారు. మాదాపూర్‌లోని హైటెక్ సిటీ లో యశోద దవాఖానల యాజమాన్యం సహకారంతో పర్యావరణ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. మానవ ఆరోగ్యాన్ని సమర్థిస్తూ పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడంలో యశోద దవాఖాన యాజమాన్యం ముందుంటుందన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు, డాక్టర్ దిలీప్ బానుశాలి ఆసుపత్రి పరిశ్రమ (వైద్యరంగం) ద్వారా పర్యావరణ రక్షణ యొక్క అవసరం ఆవశ్యకతను వివరించారు. యశోద ఆసుపత్రి లీడ్ హాస్పిటల్ సౌత్‌జోన్ రెండు వద్ద మెడికల్ సర్వీసెస్ డాక్టర్ లింగయ్య పర్యావరణ కార్యక్రమాలు, సహాయం, వ్యవస్థల అత్యవసర అవసరాన్ని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దవాఖానలు, నర్సింగ్ హోమ్స్ నుంచి ఆహ్వానితులు, హరిత కార్యక్రమాలను అభ్యసిస్తున్న దవాఖానలకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో పర్యావరణ సహాయక సేవలు ఉత్పత్తులు ప్రదర్శించారు. కార్యక్రమంలో నిపుణుల చర్చలు, భాగస్వామ్య సెషన్లు, గ్రీన్‌హెల్త్ కోసం తీసుకోవలసిన చర్యలు, నిపుణుల నుంచి స్థిరమైన పద్ధతులను అనుసంధించడానికి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందిద్దామని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సతీశ్ రెడ్డి, డాక్టర్ రమేశ్, డాక్టర్ రజనీకుమారి, డాక్టర్ అశ్విని, అమరేశ్వర్, శాంతి భట్టాచార్య, డాక్టర్ అమితా రాణి, డాక్టర్ కీర్తన, బాల శ్రీనివాస్ పాల్గొన్నారు.




## శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు

**ఉప్పల్, జూన్ 7:** ఉప్పల్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉషణ స్కూల్ అఫ్ డాన్స్ నాట్యాచారిని కుమారి యశస్వినీ శ్రీ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన చేపట్టారు. ఇందులో భాగంగా శబ్ద వందనం, మహా మహాగణపతిమ్, జతిస్వరం, జయ జయ రామ నాథ, లింగాష్టకం, వినరో భాగ్యము, పలుకే బంగారమాయెనా, ఏహి ముదం, అంశాలలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవ్య తూలికా, యశస్వినీ, ప్రణీక, సువర్చలా, శ్రీరామ్ సాహితి, స్వాతిశ్రీ, సర్వాణి, కార్తీక శర్మ, సాయి అక్షిత, లక్ష్మి ప్రియా, దీప నరేష్, చాతుర్య, నట్టువాంగం కుమారి యశస్వినీ శ్రీ, మ్రిదంగం వీరాస్వామి, గాత్రం సంజన, వయోలిన్ ధనుంజయ రావు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతిని కాపాడుకోవాలి


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సినీ హీరో ప్రవీణ్‌రావు, రాచాల యుగేంధర్‌గౌడ్

రవీంద్రభారతి, జూన్ 7: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, లక్ష సాధన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పల్లెర్ల రమేశ్ రచించిన తళుకు బెలుకు ఈత చెట్టుమ్మో తాటి చెట్టు సాంగ్ అడియో వీడియో సాంగ్ ఆవిష్కరణ శనివారం రవీంద్రభారతిలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. సభా అధ్యక్షుడుగా లక్షసాధన ఫౌండేషన్ చైర్మన్ ప్రజ్ఞారాజు వ్యవహరించిగా ముఖ్య అతిథులుగా సినీ హీరో ప్రముఖ వైద్యనిపుణులు ప్రవీణ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణలో సాంస్కృతిక విప్లవం రావాలని మన సంస్కృతిని మనం కాపాడుకోవాలని జానపద సాహిత్యంతో ప్రజలను చైతన్యవంతం చేయాలని ప్రజలకు అనుగుణంగా పాటలు రచయితలు రాయాలని ఆయన పేర్కొన్నారు. ప్రజల శ్రమను మరిపించే శక్తి పాటకు మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్, జాజుల లింగం గౌడ్, యాదగిరిగౌడ్, మల్లెపూల వెంకటరమణ, నిర్వాహకులు పి. బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులు ఆయుధాలు వీడాలి



మాదాపూర్ : మావోయిస్టులు ఆయుధాలను వీడి జనజీవనంలో కలువాలని బీజేవైఎం నాయకుడు నిఖిల్ విజ్ఞప్తి చేశారు. శనివారం బీజేవైఎం ఆధ్వర్యంలో అయ్యప్ప సొసైటీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మావోయిస్టులు ఆయుధాలు వీడాలని కోరారు. తూటాలకు దేశవ్యాప్తంగా వేల మంది బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

## దరఖాస్తులు ఆహ్వానం

**చర్లపల్లి** : ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉద్యోగావకాశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నామని క్యాడర్ టెక్ మహీంద్రా ఫౌండేషన్ ప్రతినిధి నాగరాజు పేర్కొన్నారు. శనివారం కుషాయిగూడలో ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు కంప్యూటర్ కోర్సుల్లో ఉచితంగా నాలుగు నెలల పాటు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి వివిధ కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని, 18 నుంచి 27 ఏండ్లలోపు వారు కోర్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈసీఐఎల్‌లోని తమ కార్యాలయంలో పేర్లను నమోదు చేసుకోవాలని, వివరాలకు ఫోన్ నంబర్ 9100056 583లో సంప్రదించాలని ఆయన కోరారు.

## మంత్రివర్గ సమావేశాల్లో పెన్షనర్ల ఊసేలేదు

ఖైరతాబాద్, జూన్ 7 : రాష్ట్ర మంత్రివర్గ సమావేశాల్లో పెన్షనర్ల ఊసె ఎత్తడం లేదని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. రాజేంద్రబాబు, ఎంవీ నర్సింగరావు, ఆర్థిక కార్యదర్శి బి. నర్సయ్యలు శనివారంఠ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం మొక్కుబడిగా డీఏను ప్రకటించడం సరికాదని, ఇటీవల ఉప ముఖ్యమంత్రి విడుదల చేసిన ప్రకటనలో కూడా పీఆర్సీ గురించి ఎలాంటి ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ కేర్ విధానంలోనూ స్పష్టత లేదని, అందరికీ నెలకు రూ.500 వసూలు చేయడం కంటె పెన్షనర్ల పెన్షన్ ఆధారంగా రూ.150, రూ.300, రూ. 500గా మూడు గ్రూపులుగా విభజించాలన్నారు. అదే మొత్తాన్ని ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌లో జమ చేయాలని కోరారు.

## రైల్వేస్టేషన్‌ను సందర్శించిన ఏడీఆర్ఎం

అంబర్‌పేట : రైల్వేశాఖ సికింద్రాబాద్ డివిజన్ ఏడీఆర్ఎం ముత్యాలనాయుడు శనివారం కాచిగూడ రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. వెయిటింగ్ హాల్, ప్లాట్‌ఫాంలు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జి, లిఫ్టులు, ఎస్కలేటర్లు, క్లాక్ రూమ్స్, స్టాళ్లు, సర్క్యులేషన్ ఏరియా పరిశీలించారు. ప్యాసింజర్లకు కావాల్సిన వసతులను కల్పించాలని ఆదేశాలు ఇచ్చారు. ఎస్ఆర్ డీసీఎం అనిరుథ్, ఎస్ఆర్ డీఈఎన్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## చర్లపల్లి చెరువులో డెవిల్ ఫిష్ దర్శనం

**చర్లపల్లి, జూన్ 7**: మత్స్యకారులకు జీవనోపాధిగా మారిన చర్లపల్లి చెరువులో టన్ను లకొద్ది డెవిల్‌ఫిష్ దర్శనమివ్వడంతో మత్స్యకారులు ఆందోళన గురయ్యారు. మృగాశిరకార్తె సందర్భంగా శనివారం చేపలు పట్టేందుకు వెళ్లిన మత్స్యకారులకు దయ్యం చేప లు టన్నుల కొద్ది వలలో పడడంతో వారు ఖంగుతిన్నారు. ఈ సందర్భంగా చర్లపల్లి మత్స్యకారుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఈగ సత్యనారాయణ, విజయ్‌కమార్, ప్రతినిధి ఎంకిరాల నర్సింహులు మాట్లాడుతూ ప్రభుత్వం చేప పిల్లలను అందజేయడంతో చెరువులో వదిలామని, దీంతో దయ్యం చేపల పిల్లలు రావడంతో టన్నుల కొద్ది చేపలు చెరువులో పెరిగాయన్నారు. అదేవిధంగా గత ఆరు నెలల క్రితం చెరువులో మూడున్నర లక్షలతో చేప పిల్లలను కొనుగో లు చేసి చెరువులో వదిలామని దయ్యం చేప లు చెరువులో వేసిన చేప పిల్లలను తినడంతో చెరువు మొత్తం దయ్యం చేపలతో నిండిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా మత్స్యకారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు చెరువును సందర్శించి తమను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి మత్స్యకారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


చర్లపల్లి చెరువు వద్ద డెవిల్ ఫిష్‌ను చూపిస్తున్న మత్స్యకారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు